ANDHRA JYOTHI [redacted]
2 JUL 2021

## పుదుచ్చేరి అభివృద్ధికి సహకరించాలి



యానాం, జూలై 1: పుదుచ్చేరి అభివృద్ధికి సహకరించాలని ప్రధాని నరేంద్ర మోదీని పుదుచ్చేరి బీజేపీ ఎమ్మెల్యేలు కోరారు. బీజేపీకి చెందిన పుదుచ్చేరి అధ్యక్షుడు స్వామినాథన్, స్పీకర్ సెల్వం, మంత్రులు నమశ్శివా యమ, సాయిజ్రావణ్‌కుమార్ నేతృత్వంలో 12మంది బృందం ఢిల్లీ వెళ్లిన విషయం తెలిసిందే. గురువారం వారు మోదీని కలిసి పుదుచ్చేరి అభివృ ద్ధికి సహకరించాలని కోరారు. అనంతరం వివిధ అంశాలపై మోదీతో చర్చించారు. ప్రధాని మోదీని కలిసిన వారిలో యానాం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, పుదుచ్చేరి బీజేపీ ఎమ్మెల్యేలు, నామినేటెడ్ ఎమ్మెల్యేలు, బీజేపీకి మద్దతు ఇస్తున్న స్వతంత్ర ఎమ్మెల్యేలు ఉన్నారు

ENADU
2 JUL 2021 [redacted]

## టీకా కార్యక్రమానికి సహకరించాలి

యానాం: కొవిడ్ తీవ్రత నుంచి బయటపడేం దుకు దోహదపడే టీకా కార్యక్రమానికి ప్రతి ఒక్కరు సహకరించాలని పరిపాలనాధికారి అమ న్‌శర్మ కోరారు. పుదుచ్చేరిలో రాత్రి 10 వరకు మినహాయింపు ఉన్నప్పటికీ సరిహద్దు ఆంధ్రాలో అమలు చేస్తున్న విధంగా యానాంలో కర్ఫ్యూను ఈనెల 15 అర్ధరాత్రి వరకు సాయంత్రం 6 నుంచి ఉదయం 6 వరకు అమలు చేస్తామన్నారు.

## మద్యం స్వాధీనం

యానాం: యానాంలోని కురసాంపేటలో సంగాడి శ్యామ్‌కుమార్ అనే వ్యక్తి వద్ద 224 లీటర్ల మద్యం పీసాల్పి పోలీస్ నిలయ అధికారి ఎస్.రాము స్వాధీనపరుచుకుని కేసు నమోదు చేసి ఎక్సైజ్ అధికారులకు గురువారం స్వాధీనం చేశారు.

SAKSHI [redacted]
2 JUL 2021

## పుదుచ్చేరిని ఉత్తమంగా అభివృద్ధి చేయాలి

యానాం, న్యూస్‌టుడే: ఎన్డీయే కూటమి నేతృ త్వంలో పుదుచ్చేరిని ఉత్తమంగా అభివృద్ధి చేయా లని భాజపా నేత ఎ.నమశ్శివాయం నేతృత్వంలో



ప్రధాని నరేంద్ర మోదీతో పుదుచ్చేరి భాజపా ఎమ్మెల్యేలు, మంత్రులు, యానాం ఎమ్మెల్యే గొల్లపల్లి

ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్యనేతలు ప్రధాని నరేంద్రమో దీని కోరారు. గురువారం మధ్యాహ్నం ప్రధానిని కలిసిన భాజపా ఎమ్మెల్యేలు, యానాం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ పెళ్ల తరబడి పుదుచ్చే రికి గుదిబండలా మారిన రూ.8,500 కోట్ల కేంద్ర రుణాన్ని రద్దు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. కొవిడ్ సాయంగా రూ.500 కోట్లు అందించాలని, పుదుచ్చేరిలో నూతన అసెంబ్లీ భవన నిర్మాణానికి రూ.210 కోట్లు ఇవ్వాలని కోరారు. అనంతరం రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్, హోంశాఖ సహాయమంత్రి జి.కిషన్‌రెడ్డిలను భాజపా నేతలు కలిశారు.

## రోటరీ క్లబ్ అధ్యక్షుడిగా పెద్దిరెడ్డి

యానాం: యానాం రోటరీక్లబ్ అధ్యక్షుడిగా పెద్ది రెడ్డి.రవికుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్ర వారం రోటరీ క్లబ్ సమావేశంలో కార్యదర్శిగా టీవీఎస్ రాజేశ్వరరావు, ఎన్నికకాగా పూర్వ అధ్య క్షుడు గాజుల బ్రహ్మానందం (బాబీ)ను 3020 రోటరీ క్లబ్‌కు అసిస్టెంట్ గవర్నర్‌గా నియమిస్తూ రోటరీ గవర్నర్ ఎం.రామారావు ఉత్తర్వులు జారీ చేశారు.

## ప్రధాని మోదీని కలిసిన ఎమ్మెల్యేలు



ప్రధాని మోదీతో పుదుచ్చేరి ఎమ్మెల్యేలు, చిత్రంలో యానాం ఎమ్మెల్యే అశోక్

యానాం: పుదుచ్చేరిలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత బీజేపీ ఎమ్మెల్యేలు, ప్రభుత్వానికి మద్దతిస్తున్న ముగ్గురు స్వతం త్రుల బృందం గురువారం ఢిల్లీలో ప్రధాని నరేంద్రమోదీని మర్యాద పూర్వకంగా కలుసు కున్నారు. ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ సైతం బృందంలో ఉన్నారు.

SAKSHI
2 JUL 2021

## వేతన బకాయిలు చెల్లించండి

యానాం: మున్సిపాలిటీ బకాయిపడిన 10 నెలల వేతనాలు చెల్లించాలని సిబ్బంది డిమాం డ్ చేశారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ కరోనా తీవ్రంగా ఉన్న సమ యంలో ప్రాణాలు సైతం లెక్కచేయకుండా తామంతా విధులు నిర్వహించామని, ప్రస్తుతం జీతాలు లేక అల్లాడుతున్నామని, మున్సిపల్ కమిషనర్ స్పందించి సమస్యను పరిష్కరించాలన్నారు.

ANDHRA PRABHA
[redacted]
2 JUL 2021

## మోడీని కలిసిన పుదుచ్చేరి మంత్రుల బృందం

యానాం, ప్రభన్యూస్ : కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరి క్యాబినెట్ నూతన కార్యవర్గం గురువారం భారత ప్రధాని నరేంద్ర మోడీని మర్యాదపూర్వకంగా కలిశారు ఎన్డీఏ కూటమి క్యాబినెట్ ఏర్పాటు ఈనెల 27న ఏర్పాటు అయిన విషయం విదితమే ఈ మేరకు ప్రమాణ స్వీకారం చేసిన బీజేపీ మంత్రులు, ఎమ్మెల్యేలు మర్యాదపూర్వకంగా మోడీ ని కలిసి సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో యానం ఇండిపెండెంట్ ఎమ్మెల్యే బీజేపీకి మద్దతుదారు గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ కూడా పాల్గొన్నారు